కదం తొక్కుతాం..

కాసాని జ్ఞానేశ్వర్‌ను గుండెల్లో పెట్టుకుని గెలిపించుకుంటాం

కాంగ్రెస్ నేతల కుట్రలను ఛేదిస్తాం

చేవెళ్ల గడ్డపై బీసీ బిడ్డను గెలిపించుకుంటామంటున్న బీసీ సంఘాల నాయకులు

చేవెళ్ల లోక్‌సభ పోరాట పథంలో కదం తొక్కుతామని బీసీ సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తామంటున్నారు. బీసీల దశ, దిశను మార్చి అందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అలుపెరగని పోరాటం చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నారు. పార్టీలు, గుర్తులతో సంబంధం లేకుండా చేవెళ్ల గడ్డపై బీసీ బిడ్డను గెలిపించి తీరుతామని ఘంటాపథంగా చెబుతున్నారు. ఇటువంటి అవకాశం మళ్లీ రాదని, ఇప్పటివరకు ఓటు బ్యాంకుగానే చూసిన కాంగ్రెస్ వంటి పార్టీలకు లోక్‌సభ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేస్తున్నారు.

- రంగారెడ్డి, మే 8 (నమస్తే తెలంగాణ)

బీసీలు చైతన్యాన్ని చాటాలి..

- ఆలూరి కుమార్, మాజీ సర్పంచ్ ,ఎల్కగూడ, మొయినాబాద్

బీసీలు చైతన్యం చాటే సమయం ఆసన్నమైనది. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు చెట్టుకొకరు పుట్టకొకరు కావడంతో ఐక్యత కొరవడింది. బీసీలు ఎవరికి వారు చీలిపోవడంతో రాజ్యాధికారం దిశగా వెళ్లడం లేదు. బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌కు వెళ్తే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి. బీసీ నేత కాసానికి ఓటు వేసి గెలుపించుకుందాం.

హ్యాట్రిక్ విజయం..బీఆర్ఎస్‌దే..

- ఆలూరి రమేశ్, కుతుబుద్దీన్‌గూడ, మొయినాబాద్

చేవెళ్ల గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. జనాభాలో బీసీల శాతం ఎక్కువగా ఉన్నా బీసీలకు సరైన న్యాయం జరుగడంలేదు. బీసీలు రాజకీయాల్లో ఎదిగేందుకు ఇది మంచి అవకాశం. చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థిని భారీ మెజార్టీతో పట్టం కట్టి బీసీల బాలాన్ని చూపాలి. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తూ అగ్రవర్ణాల వారు రాజ్యాధికారాన్ని చేపడుతున్నారు. అందువల్ల ఇప్పుడు బీసీలందరూ ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి మన సత్తాను చాటాలి.

బీసీలు సంఘటితం కావాలి..

- పాలెమోని శ్రీలతాశ్రీహరి గూడూరు, కందుకూరు

బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను ఈ లోక్‌సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలి. ఆయనకు బీసీల సమస్యలు తెలుసు. అందువల్ల వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. బీసీలందరూ పార్టీలకతీతంగా సంఘటితం కావాల్సిన సమయం వచ్చింది. చేవెళ్ల గడ్డపై బీసీల సత్తాను చాటుదాం.

జెండాలను పక్కనబెట్టాలి..

-పాన్న అంజయ్య, ఆకులమైలారం ,కందుకూరు.

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవెళ్ల ఎంపీ టికెట్ కేటాయించిన తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. వచ్చిన అవకాశాన్ని బీసీలందరూ సద్వినియోగం చేసుకుని..కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుని అహంకారపూరిత నేతలకు తగిన గుణపాఠం చెప్పాలి. అందుకు బీసీలందరూ పార్టీలకతీతంగా.. జెండాలను పక్కనబెట్టి సంఘటితం కావాలి.

బీసీ నాయకుడిని చేవెళ్ల ఎంపీగా గెలిపిస్తాం

- రమేశ్, మున్నూరు కాపు సంఘం నాయకుడు శంషాబాద్

బీసీ నాయకుడిని చేవెళ్ల ఎంపీగా గెలిపించుకుని మన సత్తాను చాటుదాం. ఎన్నో ఏండ్ల తర్వాత బీసీ నేతకు చేవెళ్ల నుంచి పోటీ చేసే అవకాశాన్ని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కల్పించడం సంతోషకరం. అందువల్ల బీసీలందరం ఏకమై కాసానిని గెలిపించి మన సత్తా.. ఐక్యతను చాటుదాం.

కారు గుర్తుకు ఓటేయాలి..

-సురేశ్‌ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకుడు శంషాబాద్

కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ కేటాయించడం అభినందనీయం. 96 కులాలను ఏకతాటిపైకి తెచ్చిన బీసీ నేతకు పార్టీలకతీతంగా ఓట్లు వేసి గెలిపించుకోవాలి. కాసానిని గెలిపించుకుంటే మన హక్కులను మనం సాధించుకోవచ్చు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలి.

సమస్యలు పరిష్కారమవుతాయి..

- విఠల్, పూలపల్లి గ్రామం, నవాబుపేట

బీసీలందరం ఐక్యంగా ఉండి ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా కాసానిని గెలిపించి బీసీల ఐక్యతను చాటుదాం. ఏండ్లుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ, బీసీల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారు. అలాం టి నాయకుడు పార్లమెంట్‌లో ఉంటే మన సమస్యలూ పరిష్కారమవుతాయి.

ఐక్యతను చాటాలి

పార్లమెంట్‌లో బీసీల గళాన్ని వినిపించాలంటే కచ్చితంగా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించాలి. బీఆర్ఎస్ అధినేత బీసీ నాయకుడికి ఇచ్చిన అవకాశాన్ని బీసీ లందరం సద్వినియోగం చేసుకోవాలి. అహంకారంతో మాట్లాడే నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి మన ఐక్యతను చాటిచెప్పాలి. **- కృష్ణ, పూలపల్లి గ్రామం, నవాబుపేట మండలం**

బీసీ అభ్యర్థిని గెలిపిస్తాం..

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా చేవెళ్ల నియోజకవర్గం నుంచి బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. కొన్నేండ్లుగా అగ్రవర్ణాల వారు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు. అలాంటి నాయకులకు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో గుణపాఠం నేర్పుతాం. బీసీల ఐక్యతను చాటి తీరుతాం. పార్లమెంట్‌లో బీసీల తరపున మాట్లాడే అవకాశాన్ని కాసానికి ఇవ్వాలి. **- సున్నల తిరుపతియ్య, కామునిపల్లి, కులకచర్ల**

కాసాని గెలుపు ఖాయం

నిస్వార్థంగా వెనుకబడిన తరగతుల అభివృద్ధికి పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. స్వలాభం కోసం పార్టీలు మారి, టికెట్లు తెచ్చుకున్నంత మాత్రాన ప్రజలు ఆదరిస్తారనుకోవడం అవివేకం. తప్పుడు మాటలు, వాగ్దానాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే నాయకులకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారు. జడ్పీచైర్మన్‌గా, ఎమ్మెల్సీగా కాసాని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాంటి నాయకుడు పార్లమెంట్‌కు వెళ్తే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయి.

- పరిగి అశోక్, చౌడాపూర్, కులకచర్ల

కాసానికి పూర్తి మద్దతు

బీసీల ఐక్యతతో చేవెళ్ల లోక్‌సభలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగుర వేస్తాం. బీసీల సత్తాను కాంగ్రెస్ పార్టీకి చూపుతాం. కులాలను కించపరిచేలా మాట్లాడటం, బీసీలను చిన్నచూపు చూస్తే సహించేదిలేదు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు పూర్తి మద్దతు ఇస్తాం.

-దొంతి శ్రవణ్ కుమార్, గంగారం, మాడాపూర్

కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం..

బీసీలందరూ ఐక్యంగా ఉండి కాంగ్రెస్ లాంటి పార్టీలకు మన బలమేంటో చూపుద్దాం. అందరం ఏకమైతే దేనినైనా సాధించొచ్చు. కాసాని లాంటి నాయకుడు పార్లమెంట్‌లోకి వెళ్తే నిరుపేదల సమస్యలు పరిష్కారమవుతాయి. బీసీలందరూ కలిసికట్టుగా కాసాని జ్ఞానేశ్వర్ వెంటే ఉండాలి. బీసీ నాయకుడిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం. **- సతీష్‌కుమార్ కొర్రర్, మియాపూర్**

బీసీల భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు

ఈ ఎన్నికలు బీసీల భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి. అందువల్ల ప్రతి బీసీ బిడ్డా ఆలోచించి ఓటు వేయాలి. బీసీలకు గుర్తింపు తెచ్చిన కాసానిని గెలిపించి మన ఐక్యతను చాటాలి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవెళ్ల టికెట్ కేటాయించడం గొప్ప విషయం. అందువల్ల పార్టీలకతీతంగా ఏకమై కాసానిని పార్లమెంట్‌కు పంపిద్దాం. **- అనంతయ్య, గొట్టిగఖుర్ద్, బషీరాబాద్.**

బీఆర్ఎస్‌తోనే బీసీలకు న్యాయం

బీఆర్ఎస్‌లోనే బీసీలకు ప్రాధాన్యమున్నది. ఆ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. కాసానిని గెలిపించి చరిత్ర సృష్టించాలి. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో పార్టీల నిర్ణయాల్లో మార్పు రావాలి. బీసీలు నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలంటే కాసాని గెలుపు ఒక్కటే మార్గం. ప్రతి బీసీ బిడ్డా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. కాసాని గెలుపు.. బీసీల ఐక్యతకు మలుపు కావాలి.

- అన్నపూర్ణ వైస్ ఎంపీపీ, బషీరాబాద్

ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

కలెక్టర్ శశాంక

ర్యాండమైజేషన్‌పై మాట్లాడుతున్న కలెక్టర్ శశాంక, పాల్గొన్న అధికారులు

రంగారెడ్డి, మే 8(నమస్తే తెలంగాణ): చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి సంబంధించిన అదనపు ఈవీఎంల సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ బుధవారం ముగిసింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక నేతృత్వంలో సాధారణ పరిశీలకుడు రాజేందర్‌కుమార్ కటారియా, వ్యయ పరిశీలకుడు రాజీవ్ చావ్రా సమక్షంలో రంగారెడ్డి కలెక్టరేట్‌లో అదనపు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్ల రెండవ విడుత ర్యాండమైజేషన్ నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని వికారాబాద్ జిల్లాకు చెందిన పరిగి, వికారాబాద్, తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో కమిషనింగ్ సందర్భంగా సాంకేతిక సమస్యలు తలెత్తిన ఈవీఎంల స్థానంలో అదనంగా కేటాయించబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలకు రెండో విడుత సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ నిర్వహించారు. పరిగి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బీయూలు 13, సీయూలు 20, వీవీ ప్యాట్లు 14 అదనంగా కేటాయించగా, వికారాబాద్ సెగ్మెంట్ పరిధిలో బీయూలు 12, సీయూలు 14, వీవీ ప్యాట్లు 6 అదనంగా కేటాయించారు. తాండూర్ సెగ్మెంట్ పరిధిలో బీయూలు 12, సీయూలు 19, వీవీ ప్యాట్లు 8 అదనంగా కేటాయిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ అదనపు సీయూలు సెక్టోరల్ అధికారుల వద్ద రిజర్వ్‌లో ఉంచడం జరుగుతుందని, పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే నిమిషాల వ్యవధిలోనే సెక్టోరల్ అధికారులు సంబంధిత పోలింగ్ స్టేషన్‌కు చేరుకుని తమ వద్ద రిజర్వ్‌లో ఉండే సీయూలను సమకూరుస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎంసీఎంసీ కేంద్రం సందర్శన

రంగారెడ్డి, మే 8(నమస్తే తెలంగాణ): చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) సెంటర్‌ను, కంట్రోల్ రూమ్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాజీవ్‌చావ్రా బుధవారం పరిశీలించారు. కేంద్రంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐడీవోసీలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. 1950 టోల్‌ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. చెక్‌పోస్టుల వద్ద ఎస్ఎస్‌టీ బృందాల పనితీరును జీపీ ఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సంబంధిత అధికారులు ఉన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు

జిల్లాలో రూ.2.95 కోట్లు సీజ్
ప్రతి వాహనాన్ని
పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు
24 గంటలపాటు
చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు

వికారాబాద్, మే 8, (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తుండడంతో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తూ డబ్బు, మద్యం తరలకుండా చర్యలు తీసుకుంటున్నారు. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో నిఘా పెంచారు. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలు, మండలాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద విస్తృతంగా వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు.

రూ.2.95 కోట్ల నగదు స్వాధీనం...

ఎన్నికల అధికారులు నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్లతోపాటు పోలీసులు నిత్యం తనిఖీలు చేస్తున్నారు. నాలుగు నియోజకవర్గాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద, అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలు చేపడుతున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం రూ.50 వేల మించి నగదును తరలించినట్లయితే సంబంధిత డబ్బుకు సంబంధించి సరైన ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాల్సి ఉంటుంది. పోలీసుల్లో తనిఖీల్లో పట్టుబడిన డబ్బుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోయినట్లయితే సంబంధిత నగదును జిల్లా ఎన్నికల అధికారులకు అప్పజెప్తారు. అదేవిధంగా రూ.10 లక్షలకు మించి నగదు పట్టుబడినట్లయితే సంబంధిత నగదును ఐటీ శాఖకు జిల్లా ఎన్నికల అధికారులు అప్పజెప్పనున్నారు. జిల్లావ్యాప్తంగా పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఇప్పటివరకు రూ.2.95 కోట్ల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా రూ.12.14 లక్షల విలువైన 3587 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు 169 మందిపై కేసులు నమోదు చేశారు. మరోవైపు రూ.1.05 లక్షల విలువ చేసే 4.20 కిలోల గంజాయి, రూ.24.15 లక్షల విలువ చేసే 338 గ్రాముల బంగారం, 5.12 కిలోల వెండిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో 240 లైసెన్స్‌డ్ గన్లు ఉండగా, ఇప్పటికే 218 మంది డిపాజిట్ చేయడం జరిగింది. జిల్లావ్యాప్తంగా 262 మందిని బైండోవర్ చేశారు. మరోవైపు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చుపై కూడా ఎన్నికల అధికారులు నిఘా పెట్టారు. ప్రతీ రోజు ఏ పార్టీ అభ్యర్థి ప్రచారంలో భాగంగా ఏయే ఖర్చు పెడుతున్నారనే దానిపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నారు.

చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు..

జిల్లాలో 15 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పోలీసు, రెవెన్యూ అధికారులతో చెక్‌పోస్టుల్లో బందోబస్తు నిర్వహిస్తున్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో 7 చెక్‌పోస్టులు, 8 అంతర్ జిల్లా సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. జిల్లాకు ఆనుకొని ఉన్న కర్నాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చంద్రకల్ వద్ద, కొడంగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కస్తూరుపల్లి వద్ద, బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మైల్వార్, ఇందర్‌చెడ్, నవాంగి వద్ద, కరన్‌కోట్ పీఎస్ పరిధిలో కొత్తాపూర్ వద్ద, బంట్వారం పోలీస్‌స్టేషన్ పరిధిలో బొపనారం వద్ద అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

పోలింగ్ ఏర్పాట్లు వేగవంతం..

- **చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం**
- **స్ట్రాంగ్ రూంలలో భద్రపర్చిన ఈవీఎంలు**
- **25శాతం అదనంగా బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు**
- **2,877 పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన**

రంగారెడ్డి, మే 8(నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండడంతో అధికార యంత్రాంగం పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేసింది. వృద్ధులు, దివ్యాంగులు, పోలింగ్ సిబ్బంది ఓటింగ్ ప్రక్రియను ఇప్పటికే అధికారులు పూర్తి చేశారు. ఎన్నికల సామగ్రి, ఈవీఎంలను చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించారు. అక్కడి స్ట్రాంగ్ రూంల్లో వాటిని భద్రపర్చారు. ఈవీఎంలకు సంబంధించి రెండు విడుతల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన సాధారణ పరిశీలకుడు రాజేందర్‌కుమార్ కటారియా, వ్యయ పరిశీలకుడు రాజీవ్ చావ్రాల సమక్షంలో కలెక్టర్ శశాంక ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు.

2,877 పోలింగ్ కేంద్రాలు..

చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో 10,791 బ్యాలెట్ యూనిట్లను, 3,594 కంట్రోల్ యూనిట్లను, 4,025 వీవీ ప్యాట్లను వినియోగిస్తున్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యాక ఈవీఎంలను ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్‌రూమ్‌ల్లో భద్రపర్చారు. అదనంగా 25 శాతం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను సిద్ధంగా ఉంచారు. ఎన్నికల సామగ్రిని ఈనెల 12న ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పంపిణీ చేయనున్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు జరిగే చేవెళ్లలోని బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు తరలిస్తారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 29,38,370 మంది 2,877 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకోనుండగా..అన్ని కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు.

సిబ్బందికి పూర్తయిన శిక్షణ..

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ పూర్తయింది. రెండు విడుతలుగా శిక్షణ ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది నియమానికి సంబంధించిన ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయింది. ఒక్కో పోలింగ్ కేంద్రానికి పీవో, ఏపీవోలు, ఇద్దరు ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించారు. 20 శాతం సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ నిశితంగా వెబ్ కాస్టింగ్ ప్రక్రియ ద్వారా పర్యవేక్షించేందుకు సూక్ష్మ పరిశీలకులను నియమించారు. పోలింగ్ చీటీల పంపిణీ, ఓటర్ గైడ్‌ల పంపిణీ కూడా పూర్తికావొచ్చింది.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

కలెక్టర్, ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

ఎన్నికలకు సంబంధించిన పలు వివరాలను తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర అధికారులు

వికారాబాద్, మే 8 : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్, ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి కోరారు. బుధవారం వికారాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని ఈవీఎంల గిడ్డంగిలో వీవీ ప్యాట్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నియోజకవర్గాల వారీగా కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ నియోజకవర్గాల అవసరాల నిమిత్తం వికారాబాద్‌కు 12 బి.యూలు, 14 సి.యూలు, 6 వీవీ ప్యాట్‌లు కేటాయించగా, పరిగి నియోజకవర్గానికి 13 బి.యూలు, 20 సి.యూలు, 14 వీవీ ప్యాట్‌లు, తాండూరుకు 12 బి.యూలు, 19 సి.యూలు, 8 వీవీ ప్యాట్ లు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గానికి 7 బి.యూలు, 11 సి.యూలు, 3 వీవీ ప్యాట్‌ల చొప్పున కేటాయించి ఆయా నియోజకవర్గాలకు సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, ఈవీఎంల నోడల్ అధికారి సుగుణబాయి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ అధికారి శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ నరసింహారెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ టౌన్ : దెబ్బ తిన్న మామిడి తోటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి నిశాంత్‌కుమార్

మొయినాబాద్‌లోని సురంగల్‌లో నేల రాలిన మామిడి కాయలు

అకాల వర్షం.. అన్నదాతకు నష్టం..

నేలకు ఒరిగిన వరి.. రాలిన మామిడి

మొయినాబాద్, మే 8 : ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం అన్నదాతను ఆగం చేసింది. అన్నదాత ఆరుగాలాలు కష్టపడి పండించిన పంటలు ఈదురు గాలులు, వడగండ్ల వర్షానికి నేలపాలైంది. మామిడి కాయలు నేల రాలాయి. వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన పంట చేతికి వచ్చే సమయంలో నేలపాలవ్వడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సురంగల్ గ్రామంలో నిర్దుల కృష్ణారెడ్డి మామిడి తోటను లీజుకు తీసుకున్న వ్యాపారి నేల రాలిన పంటను చూసి ఆవేదన వ్యక్తం చేశాడు. మండల పరిధిలోని ఎన్కేపల్లిలో వరి, మామిడి తోటలతో పాటు సురంగల్ గ్రామంలో నిర్దుల కృష్ణారెడ్డి మామిడి తోటలో మామిడి కాయలు రాలడంతో మండల వ్యవసాయ అధికారి రాగమ్మ బుధవారం పరిశీలించారు. పంట నష్టానికి సంబంధించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని వ్యవసాయ అధికారి చెప్పారు.

ఎనభై ఎకరాల్లో బొప్పాయి, ముప్పై ఎకరాల్లో మామిడి..

మంచాల : మండలం వివిధ గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి అపార నష్టం ఏర్పడింది. బుధవారం మండలంలోని ఆరుట్ల, మంచాల, చెన్నారెడ్డి గూడ గ్రామాల్లో నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. ఆరుట్లలో ఎనభై ఎకరాల వరకు బొప్పాయి పంట

మంచాల: చెన్నారెడ్డి గూడలో రైతుకు ఆర్థిక సాయం చేస్తున్న బీఆర్ఎస్ మండల నాయకుడు

షాబాద్ మండలం కుమ్మరిగూడ-మామిడిపల్లి రోడ్డులో ఈదురు గాలికి విరిగి పడిన చెట్టు

పూర్తిగా నేలకు ఒరిగిందని, అదేవిధంగా మంచాలలో ముప్పై ఎకరాల వరకు మామిడి కాయలు పూర్తిగా నేలరాలాయని ఏవో జ్యోతిశ్రీ బుధవారం తెలిపారు. పంటనష్ట పోయిన రైతుల వివరాలను సేకరించి జిల్లా స్థాయి అధికారులకు నివేదిక పంపనున్నట్లు చెప్పారు.

పంటపొలాలను పరిశీలించిన వివిధ పార్టీల నాయకులు

నష్టపోయిన పంటలను వివిధ పార్టీల నాయకులు పరిశీలించారు. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన రైతు ఎర్రమోని మహేశ్ ఫౌల్ట్రీఫారం పైకప్పు ధ్వంసం కావడంతో ఈవిషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు అతడిని పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం చేశారు. వారి వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బహదూర్, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జంగయ్య గౌడ్, శ్రీశైలం, సికిందర్‌రెడ్డి, రాము. జంగయ్య, రాంరెడ్డి, శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, మాసయ్యగౌడ్, జంగయ్య, చంద్రయ్యతో పాటు పాల్గొన్నారు.

షాబాద్‌లో

షాబాద్ : మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో కురిసిన వర్షానికి పోనమోని కు